విపత్తుల నివారణపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం

భైంసా, ఫిబ్రవరి 6 : భైంసా కిసాన్ గల్లీలోని పాత మున్సిపాలిటీలో మంగళవారం ఎన్‌డీఆర్ఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో ప్రకృతి విపత్తుల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు తదితర విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ బృందం కమాండర్ పింటూ నంది, రమేశ్, బాలకృష్ణ, కోటేశ్వర్ రావు, పట్టణ సీఐ రాజారెడ్డి, ఏఈ యకుల్ అలీ, నాయకులు గాలి రవి, బాలాజీ సూత్రావే,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల కార్యవర్గం

అధ్యక్షుడిని సన్మానిస్తున్న డా. రామకృష్ణ గౌడ్

భైంసా, ఫిబ్రవరి, 6 : తెలంగాణ ఉద్యమకారుల ముథోల్ నియోజకవర్గ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పండిత్ రావు, ప్రధాన కార్యదర్శిగా భీంరావు డొంగ్రే, కోశాధికారిగా నాగోరావు, ఉపాధ్యక్షులుగా కొట్టె హన్మండ్లు, ఉత్తం బాలేరావు, కార్యదర్శి డా. మోహన్‌ను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, శేఖర్, చాకటి లస్మన్న, రవి పాండే, గిరిధర్ జంగ్మే, జనార్దన్ రెడ్డి ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపవద్దు

మాట్లాడుతున్న ఎస్ఐ యాసిర్ ఆరాఫత్

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 6 : మద్యం తాగి వాహనాలు నడపవద్దని తాగిన మైకంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని ఎస్ఐ యాసీర్ ఆరాఫత్ తెలిపారు. మంగళవారం కాల్వ గ్రామంలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాల లోపు వారు వాహనాలు నడప వద్దని సూచించారు. వైస్ ఎంపీపీ బాబు రావు, గ్రామ ప్రత్యేకాధికారి స్రవంతి, కాల్వ ఆలయ చైర్మన్ పూజారం మహేశ్, తాజా మాజీ సర్పంచ్ ఆడెపు తిరుమల, నాయకులు ఆడెపు శ్రీనివాస్, కారోబార్ శ్రీనివాస్‌రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

కార్యవర్గం

పెంబి, ఫిబ్రవరి 6 : ఆశ కార్యకర్తల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగా మణి, ప్రధాన కార్యదర్శిగా రజిత, కోశాధికా రిగా రజిత, సలహాదారులుగా స్వప్న, వినోద, సుజాత, లక్ష్మి ఎన్నికయ్యారు.

PUBLIC NOTICE

All the general public hereby informed that **MR.AKULOLLA LAXMAN S/o. LINGANNA**, Occ:Business, R/o.H.No. 3-1-58, Kishan galli, Bhainsa, Dist. Nirmal intended to deposit his title deeds of the over the property of the open plot no.3 H pertains to Sy.No.13/e1, total admeasuring area 1037.5 Sq.feet = 115.27 Sq. yards situated at Bhainsa Town, under limits of municipality Bhainsa, Dist.Nirmal, Telangana state which is bounded by **East:** 30'wide road, **West:** plot no. 4H, **North:** Plot no.1H and **South:** 20' wide road At present **Mr.Akulolla Laxman S/o. Linganna** is intended to create **EQUITABLE MORTGAGE** in favor of M/s. Shriram Finance Ltd., Branch:Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

Sd/- J.Krishna Mohan Rao, Advocate
Shastrinagar South, Nirmal, Cell:9959298938

నేటి నుంచి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

మాట్లాడుతున్న ఎంపీపీ అప్క గజ్జారాం

కుంటాల, ఫిబ్రవరి 6 : బుధవారం నుంచి 14 వరకు అన్ని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు ఎంపీ డీవో దేవేందర్ రెడ్డి తెలిపారు. రోడ్డు డ్రైనేజీల ను శుభ్రం చేయడం, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, మార్కెట్‌ను శుభ్రం చేయ డం, తాగునీటి క్లోరినేషన్, పైప్‌లైన్ లీకేజీల మర మ్మతు చేపడుతామని పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఎంపీపీ అప్క గజ్జారాం, తహ సీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, ఎంపీవో రహీం, ఏవో సోమ లింగారెడ్డి పాల్గొన్నారు.

పెంబిలో..

పెంబి, ఫిబ్రవరి 6 : నేటి నుంచి వారం రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామా ల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు, పారిశుధ్యంపై అవగాహన కల్పించనున్నట్లు ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం చేయాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రవీందర్‌రెడ్డి

సోన్, ఫిబ్రవరి 6 : పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించేలా సన్నద్ధం చేయాలని జిల్లా విద్యా శాఖాధికారి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్‌లోని మంజులాపూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న ప్రత్యేక విద్యాబోధనను పరిశీలించారు. ప్రతి రోజూ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని, తక్కువ మార్కులు వచ్చిన వారిపై శ్రద్ధ తీసుకోవాలని డీఈవో సూచించారు. హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు హేమలత, సంతోష్‌కుమార్, రాజేందర్, శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, సత్యం పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కడెం/దస్తురాబాద్, ఫిబ్రవరి 6 : నిరుద్యోగులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ఊట్నూర్ డైరెక్టర్ కుమ్రం లక్ష్మణ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు కుట్టు మిషన్, మగ్గం వర్క్స్, బ్యూటీ పార్లర్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, టూ విల్లర్ మెకానిక్, హౌస్ వైరింగ్, ఏసీ రిపేరింగ్, సెల్ ఫోన్ రిపేరింగ్, సీసీ టీవీ రిపేరింగ్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత ఉండాలని, 18 వయస్సు నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం, పాన్ కార్డు, 4 పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో మార్చి 10 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఊట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లోని శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం, బస్సు చార్జీలు, ఒక జత యూనిఫామ్స్, టూల్ కిట్స్, శిక్షణ అనంతరం కోర్సు ధ్రువీకరణ పత్రాన్ని అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9949412159, 8096093085, 8985633226, 9441530494 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు విని యోగించుకోవాలని తెలిపారు.

శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 6 : బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రూప్ 1, 2, 3 పరీక్షలు రాసే అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ అందిస్తామని ఆ శాఖ జిల్లా అధికారి రాజేశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పాసైన నిరుద్యోగ అభ్యర్థులు అన్‌లైన్‌లో అన్ని వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

విశ్వకర్మలకు న్యాయం చేయాలి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 6 : జిల్లాలో విశ్వకర్మలకు ప్రభుత్వం వెంటనే ఆదుకో వాలని తెలంగాణ రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస ఆచార్య తెలిపారు. చేతి వృత్తులను ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని దాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. జిల్లాలో అర్హులైన వారిని ఎంపిక చేసి రుణాలను అందించాలని ఆయన కోరారు.

ముజ్గి పీహెచ్‌సీలో సమావేశం

సోన్, ఫిబ్రవరి 6 : నిర్మల్ మండలం ముజ్గి పీహెచ్‌సీలో మంగళవారం ఆశ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ అధ్యక్షురాలు సుజాత మాట్లాడుతూ రెండు నెలల పెండింగ్ పారితోషికం చెల్లించాలని, పనికితగ్గ అందించాలని కోరారు. 16న నిర్వహించనున్న సమ్మెలో ఆశ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లావణ్య, అనురాధ, సుశీల, సౌమ్య, అమృత, ఉమ్రిల, లక్ష్మి పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేయాలి

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 6 : ప్రతి విద్యార్థి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సీఆర్పీలు సుధాకర్ మహేందర్ పేర్కొ న్నారు. మంగళవారం అక్షర ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్, రిజిస్టర్‌లో నమోదైన వివరాలను పరిశీలించారు. ఎమ్మార్పీ సిబ్బంది హర్షద్, స్పందన్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో అన్నివర్గాలు పాల్గొనాలి

సంఘీభావం తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 6 : దేశంలో అధికారంలో ఉన్న మోది ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తున్నదని కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల జేఏసీ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా చూడాలని కోరారు. అసంఘటిత కార్మికుల సమస్యలతో పాటు ఉద్యోగ భద్రత, కార్మిక చట్టాల సంరక్షణ, నిత్యావసర ధరల తగ్గింపు, ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలాస్, శ్రీనివాస్‌చారి, లలిత, వెస్లీ, రాజన్న, రాంలక్ష్మణ్, రాజేశ్, గంగన్న, స్వదేశీ పరికిపండ్ల, గఫూర్, విలాస్, తదితరులున్నారు.

గృహ జ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలి

ముథోల్, ఫిబ్రవరి 6 : గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా పొందడానికి వినియోగ దారులు మంగళవారం నుంచి మీ ఇంటి వద్దకు వచ్చి మీటరు రీడర్ (బిల్లు కొట్టే వారికి) రేషన్ కార్డు, ఆధార్ కార్డులను చూపించి మీ యొక్క సర్వీస్ నెంబరుకు అనుసంధానం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిపొందాలని విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ తెలిపారు.

బ్యాగు, నగదు అప్పగింత

కుభీర్, ఫిబ్రవరి 6 : మహారాష్ట్రలోని ఇస్లాపూర్ తాలుకా తొటంబ గ్రామానికి చెందిన జక్కేవార్ సునీత తన భర్త గణపతితో కలిసి కుభీర్ మండలం చొండి గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చారు. అక్కడి నుండి భైంసాకు వెళ్లే మార్గంలో సాంగ్వి బస్టాండ్ వద్ద ఆగారు. హ్యాండ్ బ్యాగును అక్కడే మర్చిపోయి పోయారు. గమనించిన సాంగ్వి గ్రామస్తులు, అటుగా వెళ్తున్న కుభీర్‌కు చెందిన కమల్‌దాస్ బ్యాగును తీసి చూడగా రూ.9450 నగదు ఏటీఎం, ఆధార్ కార్డు ఉన్నాయి. దీంతో వారు పోలీస్‌స్టేషన్‌లో అప్ప గించారు. ఆధార్ కార్డు ఆధారంగా ఫోన్ నంబర్‌ను కనుక్కుని వారికి పిలిపించి నగదు, బ్యాగును వారికి అప్పగించారు.

15న జడ్పీ స్థాయి సంఘాల సమావేశం

ఎదులాపురం, ఫిబ్రవరి 6 : ఈ నెల 15వ తేదీన జడ్పీ స్థాయి సంఘాల సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో గణపతి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలు అందజేయాలని సూచించారు.

సోయా కొనుగోలు చేయాలి

జైనథ్, ఫిబ్రవరి 6 : జిల్లాలో పత్తి తర్వాత సోయాబిన్ పంటను ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని భాతీయ కిసాన్ సంఘ్(బీజేపీ) మండలాధ్యక్షుడు ఏనుగు రాకేశ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జైనథ్, బేల సోయా రైతులతో కలిసి మంగళవారం జిల్లా కేంద్రంలోని మార్క్‌ఫెడ్ కార్యాలయంలో డీఎం ప్రవీణ్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ రైతు నాయకులు కంట వెంకటేశ్ రెడ్డి, వెంకన్న, దత్తు, రైతులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

భైంసాటౌన్ : బాధిత కుటుంబానికి సాయం అందజేస్తున్న అనసూయ పవార్ ట్రస్ట్ సభ్యులు

భైంసాటౌన్, ఫిబ్రవరి 6 : మండలంలోని హాస్గుల్ గ్రామానికి చెందిన కదం ఆనంద బాయి అనే వృద్ధురాలి ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. దీంతో స్పందించిన ఎమ్మెల్యే రామారావు పటేల్ అనసూయ బాయి ట్రస్ట్ తరపున ఆర్థిక సాయాన్ని అంద జేయించారు. ట్రస్ట్ సభ్యుడు శివాజీ పటేల్, ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ సర్పంచ్‌లు ప్రకాశ్ పటేల్, రాము, హన్మండ్లు, నాయకులు భీమినేని శంకర్ పాల్గొన్నారు.

మున్యాల తండాలో..

దస్తురాబాద్, ఫిబ్రవరి 6 : మున్యాల తండా గ్రామానికి చెందిన నాగవత్ శ్రీనివాస్ కొడుకు నాగవత్ సాయికిరణ్ ఆత్మహత్య చేసుకున్నాడు. తాజా మాజీ సర్పంచ్ నాగవత్ సురేశ్ నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశాడు. చందు నాయక్, రంజిత్ నాయక్, కేశ్యా నాయక్, గంగారాం, శివలా ల్, బురాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉన్నాయి

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏవో వసంత్‌రావు

సోన్, ఫిబ్రవరి 6 : యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమయ్యే అన్ని రకాల ఎరు వులు అందుబా టులో ఉన్నాయని రైతులు ఆందో ళన చెందవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి వసంత్‌రావు పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్ మండలంలోని ఆయా గ్రామాల్లో గల ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు, ఎరువులకు సంబంధించిన అన్ని వివరాలు, రికార్డులను పక్కగా ఉంచాలని తెలిపారు. ప్రతి సోమవారం, గురువారం ఐదు దుకాణాల చొప్పున తనిఖీ చేస్తామని నిల్వలకు, స్టాక్ రిజిస్టర్లకు తేడా ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఎరువుల కొరతతో ఎక్కువ ధరకు విక్రయిస్తే రైతుల ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

విజేతలుగా ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న వీసీ వెంకటరమణ

బాసర, ఫిబ్రవరి 6 : ఐఐటీ ముంబైలో జరిగిన ఈ సమ్మిట్‌లో భాగంగా ఆర్జీయూకేటీ బాసరకు చెందిన విద్యార్థులు టీమ్ జెనిత్ పేరిట మొదటి రన్నర్ అప్‌గా సాధించి రూ. 60వేల ప్రైజ్‌మని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారిని వీసీ వెంకటరమణ అభినందించి మాట్లాడారు. భారత దేశ నలుమూలల నుంచి వచ్చిన 660 టీమ్‌లను దాటి మొదటి రన్నర్ అప్‌గా నిలవడంతో అభినందనీయమని పేర్కొన్నారు. కాగా ఎన్ఈసీలో పాల్గొ న్న ఇన్‌స్టిట్యూట్‌లో టీమ్ జెనిత్ ప్రభుత్వ విశ్వవిద్యాలయానికి చెందింది.

గ్రామాభివృద్ధికి అందించిన సేవలు అమూల్యం

సర్పంచ్ దంపతులను, వార్డు సభ్యులను సత్కరిస్తున్న గ్రామస్తులు

కుభీర్, ఫిబ్రవరి 6 : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సహకారంతో మాజీ ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధికి అందించిన సేవలు అమూల్యమని గ్రామస్తులు కొనియాడారు. మండలంలోని పార్డి (బీ) జీపీలో పదవీ కాలం పూర్తి చేసుకున్న తాజా మాజీ సర్పంచ్ తూము పుష్పలత – తూము రాజేశ్వర్ దంపతులను, పంచాయతీ కార్యదర్శి కమల్‌సింగ్, ప్రత్యేకాధికారి చంద్రకాంత్, ఉప సర్పంచ్ తుకారాం, వార్డు సభ్యులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. మాజీ సర్పంచ్ వీ మోహన్, హెచ్ఎంలు సంధ్యారాణి, నారాయణరెడ్డి, ఏఈవో సాయినాథ్, టీఏ సాయినాథ్, వడ్ల లక్ష్మణ్, సురేశ్, బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, ఫిబ్రవరి 6 : మండల కేంద్రంలో తాజా మాజీ సర్పంచ్ నిమ్మతోట రాజమణి శివయ్య దంపతులకు పలువురు శాలువా కప్పి, తినిపించి సన్మానించారు. సంఘం సభ్యులు పోషం,గంగాధర్,శేఖర్, రాకేశ్, గంగన్న, మహిళలు పాల్గొన్నారు.

ఆదివాసుల సంస్కృతీ సంప్రదాయాలు కాపాడాలి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 6: ఆదివాసీ గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కాపాడాలని ఆదివాసీ కాంగ్రెస్ ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ కోట్నాక్ తిరుపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఆదివాసీ గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు చెల్లించాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 6 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు వార్షిక పరీక్షల ఫీజు ఈ నెల 12 నుంచి మార్చి 4వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చని డీఈవో ప్రణీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో అడ్మిషన్ పొంది పరీక్షలకు హాజరు కాని వారు, పరీక్ష రాసి ఉత్తీర్ణత కానీ వారు సైతం ఈ పరీక్ష ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

గృహజ్యోతి వివరాలు చెప్పాలి

భీంపూర్, ఫిబ్రవరి 6 : గృహజ్యోతి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించి మండల వినియోగదారులు తమ సిబ్బందికి వివరాలు చెప్పాలని ఏఈ శ్రావణ్‌కుమార్ కోరారు. సిబ్బంది బుధవారం నుంచి కరెంట్ బిల్లులకు వచ్చినప్పుడు వారి ఆధార్, తెల్లరేషన్ కార్డు నంబర్లు ఇవ్వాలని కోరారు. ఈ వివరాలు ఇస్తేనే మీటర్ సర్వీసు నంబర్‌కు లింక్ చేస్తారని పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని సూచించారు.

మొరం తరలిస్తున్న వాహనాల పట్టివేత

అధికారులు పట్టుకున్న వాహనాలు

సారంగాపూర్, ఫిబ్రవరి 6 : మండలంలోని చించోలి(బీ) గ్రామశివారులో అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాలకు జరిమానా విధించినట్లు తహసీల్దార్ శ్రీదేవి తెలిపారు. చించోలి(బీ) అసైన్డ్ భూమి నుంచి అనుమతి లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న మూడు వాహనాలను రెవెన్యూ అధికారులు పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి తీసుకొచ్చారు. రెండు టిప్పర్లు, ఒక ట్రాక్టర్‌కు ఒక్కొక్క దానికి రూ. 5వేల చొప్పున రూ. 15వేలు జరిమానా విధించారు. అక్రమంగా మొరం తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ శ్రీదేవి తెలిపారు.

విద్యార్థులకు అవగాహన

మాట్లాడుతున్న ప్రొఫెసర్ రఘు

భైంసా, ఫిబ్రవరి 6 : భైంసాలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అకౌంటింగ్, ఫైనాన్స్ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘు అకౌంటింగ్‌లోని వివిధ అంశాలపై విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, ఓం ప్రకాశ్, జీ సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

నర్సారెడ్డికి ఘన నివాళి

నర్సారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 6 : పీసీసీ మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ నేత నర్సారెడ్డి సంతాప సభను మంగళవారం నిర్మల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నర్సారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. నిర్మల్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా పీసీసీ అధ్యక్షుడిగా ఆయన చేసిన సేవలను కొనియడారు. ఈ కార్యక్రమంలో అయన్స్ క్లబ్ సభ్యులు నేరేళ్ల హన్మంతు, పోలీస్ భీమేశ్, నవీద్ సురాన్, నర్సయ్య, గంగారెడ్డి, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

CHANGE OF NAME

★I, SARDAR KHAN, S/o. Alam Khan (Old), R/o. 24-135, Ashok Road, Mancherial-504 208, TS. Changed My Name as MOHAMMED SARDAR KHAN, S/o. Mohammed Alam Khan (New).
NT-311077

★I, KOMARI CHANDRAKALAVATHI (Old), R/o. 6-12, Market Road, Mancherial-504 208, TS. Changed My Name as KOMARI CHANDRAKALA (New), W/o. Komari Sridharbabu.
NT-311077

★I, LALOLLA RANJEETHA, W/o. Lalolla Bhasker Reddy, R/o. 5-2, Kadthal, Nirmal, TS, have Changed My Name as LOKA RANJITHA.
NT-311076

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677